## సంక్రాంతి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ!

బిలాస్‌పూరంతటి దూరంనించి దగ్గర చుట్టాలొస్తే ఫట్మున పదిరోజులు శలవు పెడదామంటే కుదరని బిజీవుద్యోగం--బిజీబ్రతుకు! బోల్డంతమంది అతిథిదేవుళ్ళింట్లో వుండగానే వాళ్ళకి చేసే మర్యాదల వరుసలోనే
వేడివేడిగా ఆవురావురుమని ఫలహారం ముగించి పుష్పకవిమానంలాంటి సిటీబస్సులో కూరుకుపోయేడు భాస్కరరావు.

చెమటలు కక్కుకుంటూ ఆఫీసులో తన సీట్లో కూచున్నాడో లేదో భాస్కరరావు ప్యూను వచ్చి "నమస్తేసార్. నిన్నమీరు రాలేదుకదా సార్ రిజిష్టరు కవరొచ్చింది సార్ మీపేర. ఇవాళ తెస్తాడు సార్ పోస్టుమేన్ మళ్ళీ".

భాస్కరరావు కించిత్ ఆశ్చర్యపోయేడు. స్నేహితులకూ, చుట్టాలకూ ఉత్తరాలు రాసేందుకు తను ఇంటి అడ్రసిచ్చేడు. ఆఫీసు అడ్రసుకి రాయరు. అదీగాక రిజిష్టరు లెటరు! ఎవరై వుంటుందబ్బా! "ఎక్కణ్ణించి వచ్చిందో కనుక్కున్నావా?" ప్యూన్ కనుక్కోడని తెల్సినా. "అడగలేదండీ" మేనేజరు బెల్లుకొడితే తనపని చూసుకుందికి పోయేడు ప్యూన్.

భాస్కరరావు ఆలోచనలకంతరాయంగా మేనేజరు పిలుపు వచ్చింది. భాస్కరరావు ఛాంబరులోనికి వెళ్ళేసరికల్లా మేనేజరు కోపాన్ని ఎగ్జిబిషన్‌లా ప్రదర్శిస్తూ "మీరీమధ్య శలవులెక్కువ వాడుకున్నారు". ఆ మాటకి మరో వాడయితే "నా శలవులు నేను వాడుకున్నాను. మీవి కాదుకదా సార్" అని వుండేవాడు. అలా అని భాస్కరరావు నీళ్ళు నమల్లేదు. మౌనంగా వూరుకున్నాడు. "మీరు పెట్టే శలవులవల్ల బిల్లువర్కు దెబ్బతింటోంది" మేనేజరే మళ్ళీ భాస్కరరావు మౌనాన్ని వాడుకుంటూ.

అది ఆ ఆఫీసులో కొత్తేంకాదు.

"శలవులు పెట్టకూడదని కాదు. తర్వాత వర్కుని మేనేజ్ చెయ్యగల్గివుండాలి" భాస్కరరావుకి తెల్సు. తనంటే మేనేజరు పడిచస్తాడని. అందుకే శలవుపెట్టినా వర్కు మేనేజ్ చెయ్యగల్గాలి అంటున్నాడు. తను వూరుకుంటున్నాడు కారణం పనిలో తన సిన్సియార్టీ.

భాస్కర్‌రావు మౌనంగా ఛాంబర్‌లోంచి వచ్చి కుర్చీలో కూచున్నాడు. టైపిస్టు సువర్ణ భాస్కరరావుకేసి చూసింది. ఆమె చూపుల్లో అర్థాల్ని భాస్కరరావు పోల్చుకున్నాడు. తనూ మరి మొన్న సువర్ణ శలవుపెట్టి జాయినయినపుడు ఆఫీసరు ఛాంబరులో అక్షింతలు వేయించుకు వచ్చినపుడు చూసాడుగా. బాకీ చెల్లు అనుకున్నాడు.

పోస్టుమేన్ అప్పారావ్ రానే వచ్చేడు. "నిన్న వొచ్చేసు సార్. తమరు శలవులో వున్నార్ట. రిజిష్టరు లెటరొచ్చింది" సవినయంగా అన్నాడు. సంక్రాంతి దగ్గరపడుతున్న సంబరం అప్పారావులో భాస్కరరావుకి కన్పించింది. అప్పారావు సిన్సియార్టీని, ఆ డిపార్టుమెంటు పట్ల గౌరవాన్ని భాస్కరరావు మెచ్చుకుంటూవుంటాడు. పెళ్ళయిన కొత్తలో శ్రీమతి కన్నవారింటినించి పూటకో వుత్తరం రాసేది. ఏ వుత్తరమూ 'మిస్' కాకుండా మిసెస్‌నించి వుత్తరాన్ని తెచ్చిచ్చేవాడు అప్పారావు. అదే అప్పారావునీ భాస్కరాన్నీ 'క్లోజ్' చేశాయి.

నీలిరంగు కవరు.

ఆ కవర్లు బావగారు వాడతారు.

చింపేముందు భాస్కరరావులో గజిబిజిగా ఆలోచనలు...

బావగారు ఆఫీసు అడ్రసుకి రాయరే? కొంపదీసి హౌస్ అడ్రసు మర్చిపోయారా? మర్చిపోడానికి అందులో డొంకలూ సందులూ వున్నాయా ఏవన్నానా, "36, చంగల్రావుపేట' అనేస్తే చాలు వచ్చేస్తాయే.

తినబోతూ రుచెందుకని రప్పున చింపేడు.

చిన్ని నీలంరంగు కాయితం.


అవును! బావగారి కోసం తన స్నేహితుని ప్రెస్‌లో అచ్చేయించి ఇచ్చిన లెటర్ పాడ్ కాయితాలవి!


ప్రియమైన అన్నయ్యకు సీత వ్రాయునది,

మీ బావగారికి తెలీకుండా ఇది వ్రాస్తున్నాను. ఈమధ్య బావగారి ప్రవర్తన బాగులేదు. ఏ రాత్రికో వస్తారు. అడిగితే ఆఫీసు వర్కు అంటారు. ఉద్యోగులు ఆఫీసుల్లో అర్థరాత్రి వరకూ గుమాస్తాగిరీ వెలాయిస్తారంటే నమ్మేంతటి అమాయకురాల్ని కాదు. ఆమధ్య పెళ్ళయిన కొత్తలో మనమధ్య రహస్యాలెందుకు అంటూ సత్యవతి అనే గర్ల్‌ఫ్రెండు వుండేదని చాలా సరదా మనిషని సరదాగా చెబుతూవుండేవారు. అప్పటికది వినడానికి సరదాగానే వున్నా రానురాను ఆయన ప్రవర్తనలో మార్పు గమనించేక అదీగాక సత్యవతి కూడా వాళ్ళాఫీసులో పన్జేస్తుండడంవల్ల, ఆ వుద్యోగం ఈయనే ఇప్పించేరన్న వాస్తవం వల్ల ఆయన్ని అనుమానించక తప్పటంలేదు. మాటామాటా వచ్చి సత్యవతి సంగతి అడిగేసరికల్లా ససేమిరా కాదని నన్నే పల్లేటూరి మొద్దని చూసినట్టుగా చూసి అప్పట్నించి మౌనముద్రగా మిగిలిపోయేరు. పిల్లల్ని ఆడించడం మానేశారు.

ఏదో పోగొట్టుకున్నవాడిలా, ఎవరిబలవంతంమీదో నన్ను కట్టుకున్నట్టుగా ప్రవర్తిస్తున్నారు.

ఆదర్శం అని కానీకట్నం లేకుండా కుండమార్పిడి పెళ్ళి చేసుకున్నాం. ఇప్పుడదంతా నామీద ప్రయోగం జరిగినట్టయింది. [illegible] వేళలు మాత్రం ఏవో [illegible] నేను





# అతిథి

గుడిమెట్ల గోపాలకృష్ణ

అసూయపడకపోయినా నామీద ఆయన ఈమధ్య చేయి చేసుకున్న తర్వాత ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయం చోటుచేసుకుంది. ఆయనచెల్లెలు నీదగ్గరుందిగా! నయానో భయానో నావిషయం వొకొలిక్కి తేగలవని ఆశిస్తాను. ఇందులో రాజీ పద్ధతి నాకు నచ్చదని నీకు తెలుసు. కిట్టూ, కిల్లూ బావున్నారు.

శలవు, వుంటాను.


నీ చెల్లెలు,
-సీత.

భాస్కరరావుకి మెదడులో రక్తనాళాలు తప్పక పేలిపోతాయన్పించింది.

వూహించని ఉత్తరం మరి

సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం విజయనగరంలో మూడు లాంతర్లకు కొంచెం ఎడం ప్రక్కగా వున్న ఆకు పచ్చ భవంతి విద్యుద్దీపాలతో శోభాయమానంగా వెలిగిపోతున్నప్పుడు-

వేదపండితులైన పురోహితులు 'అగ్ని




సాక్షి'అంటూ తాళి కట్టించేరు.

పెద్దలు ఆశీర్వచనాలుపల్కేరు. అక్షింతలు జల్లేరు. "మనది విజయనగరం. విద్యలనగరం. విద్య అనేది మంచిని పెంచాలి. గురుజాడవారి అడుగుజాడల్లో మనం పురోగమించాలి. దాన్ని మువ్విధంగావిరూపించేవు......" స్నేహితులు కరచాలనం చేస్తూ అన్నపలుకులు.

జీవితంలో అత్యంత విలువైన సమయంలో అత్యంత ఫోతైన విలువలు!

"శభాష్! కన్యాశుల్కమే కాదు! ఎటు వంటి కట్నం ప్రమేయం లేని, ఇరుపక్షాలకూ లాభమైన రీతిలో నువ్వూ, నీ చెల్లెలూ కుండ మార్పిడి మారేజీ చేసు కుంటున్నారు. మీ వివాహాలు మరికొందరి ప్రశ్నలకు జవాబు" అని పొగిడేరు. నాచెల్లెల్ని అతనికి, అతని చెల్లెన్ని నేనూ చేసుకుంటే మాంగల్యబలమేకాదు చెల్లెలి సౌభ్రాతృత్వం కూడా మరింత బలమిస్తుందని ఆశించేను.

కానీ......

కానీ ఏం జరిగిందిప్పుడు ?

తీసుకున్నది 'రిస్క్'. భవిష్యత్తు 'అగమ్యం' అయింది. వానకురిసి కురిసి తుఫాను కి దారివేసినట్టు దీని వల్ల నాకూ - శ్యామలకూ-

ఇక ఆలోచించలేక పోయేడు భాస్కర రావు.

"శ్యామూ, మీ అన్నయ్య గారి ప్రతాపం చూశావా" అని ఉత్తరం గిరాటేశాడు భాస్కర రావు. బావగారి మీద ఎప్పుడూ కోప్పడని ఈయనగారు ఇవాళేంటి చెప్మా ఇంకా మండి పడితున్నారు. అని బోల్డంత ఆశ్చర్యపోయి ముచ్చెమటలతో ఉత్తరం పూర్తిగా చదివింది. శ్యామల.

"మీ చెల్లెలి అనుమానానికి అర్థం లేదు"

"మీ అన్నయ్య గోపాలకృష్ణుడుగా"

"సంసారమన్నాకగుట్టూరట్టూ వుండాలి. మొగుడ్ని ఇలా వీధిలో వేసుకుంటారా ఎవరైనా"

"అదే స్థానంలో నువ్వుండి ఆలోచించు శ్యామూ. నేను రోజూ డ్యూటీ లేకుండా వేరే ఎక్కడయినా తిరిగి ఆలస్యంగా ఇంటికి వస్తే నువ్వూరుకోగలవా?"

"ఎందుకూరుకుంటాను?"

"అలాగే తనూ పూరుకోలేక నాలుగు దులిపేసి వుంటుంది. బెడిసి కొట్టింది."

"........"

RADEUS/BB/L/2-85

# మరువలేని ఆ మధుర మొుదటి పయనం

పట్టాలపై పరుగులు తీస్తున్న రైలులో పట్టలేని ఆ ఆనందం, కుతూహలం. మొదటిమారుగా నాన్న కొనిపెట్టిన లిమ్కా తాజాదనం. ప్రయాణ సమయంలో సూక్ష్మక్రిములులేని లిమ్కా సురక్షిత పానీయం అని నాన్న చెప్పిన ఆ మాటలోని సత్యం.

ప్రయాణంలో ప్రతిమారూ లిమ్కా త్రాగినపుడు వస్తుంది కదూ జ్ఞాపకం ?



లిమ్కా నిమ్మ రుచి సదా ఆనందపు అనుభూతి!

లిమ్కా

నిమ్మకాయ నీరులా మజా నివ్వగల పానీయం

ARTIFICIALLY FLAVOURED CONTAINS NO FRUIT JUICE OR FRUIT PULP.

''అయినా భార్యని ఎలా చూసుకోవాలి? ఒకింటినించి సర్వం వదిలేసి నమ్ముకొని వస్తే ఇదా ట్రీట్‌మెంట్?''

''......''

''అయినా సపోజ్ ఎవరైనా గర్ల్‌ఫ్రెండ్ వుందే అనుకో. గొప్పలాగా ఇంట్లో చెప్పకోవాలా?

''అయితే తమరికీ కొంపదీసి''

''శామలా. మాంగల్యాన్ని నిలబెట్టేది నమ్మకం. అదిలేకపోయేక యాంత్రికంగా రెండుజీవులు పరస్పరం శారీరకంగా ఒకటై మరిన్ని జీవుల్ని కనేసే యంత్రాలుగా మిగిలిపోతాం''

''మా అన్నయ్య అలాటి వాడంటే నమ్మను. వదిన్ని కాలుదించకుండా చూసుకునే వాడు. నాన్న రిటైరయిపోయేరని ఆలోచనవాడికి లేనే లేదు. ఇంటికి కానీ పంపడు''.

''.........''

''మీరుమాత్రం ఠంచనుగాఫస్టుతారీఖున మనియార్డరు చేసెస్తారు తండ్రిగార్కి.

''శ్యామూ. నీకెన్నోసార్లు చెప్పేను. పెళ్ళిళ్ళు అయ్యేవరకే మ్యూచ్యువల్ సిస్టర్స్. తర్వాత ప్రతీదానికీ మ్యూచ్యువల్ కాదే ? వాళ్ళ జీతం, వాళ్ళ జీవితం వాళ్ళది''.

''ఆ మహా మీకు బోడి వెయ్యిరూపాయలు వస్తున్నాయి. ఒక నెల మీరింటికి పంపడం మానండి. మా అన్నయ్య అట్నుంచి దారిలోకి రాకపోతే చూడండి.

''దానికీ దీనికి సంబంధమేంటి శ్యామూ. సర్లే రాత్రికి నేను విజయనగరం వెళుతున్నాను. రాయపూర్ పాశింజరుంది. బావగారితో. మాట్లాడి వస్తాను.

* * *

ట్రయిన్ కదలడానికి సిద్ధంగా వుంది. ఇంజను ఆవిర్లు కక్కుతోంది. గ్రీన్ సిగ్నల్ వెలిగివుంది.

రైలు పరుగులిడుతుంటే గతం కళ్ళ ముందు కదిలింది భాస్కరరావుకి.

గతం నెమరువేసుకుంటే సుఖదుఃఖాలు రెండూ కల్గుతాయి. భాస్కరరావుకి మాత్రం దుఃఖం కట్టలు త్రెంచుకొస్తోంది.

ఆ ప్రవాహానికి ఆనకట్ట వేయడం ఎవరి తరమూ కాదు.

తల్లి మాత్రమే ఆడపిల్లల్ని ఆప్యాయతతో కడుపులోనూ, గుండెల్లోనూ పెట్టుకొని

## రాలిపోయే ఆశ

బొప్పాయి మొక్క, పాదు చేసి నాటుతుంటే,
కాసే కాయలన్నీ నాకే యివ్వాలన్నావు హలా!
చెట్టు నిలబడింది. ఒంటిగా, నా జీవికలా,
ఎదిగింది ఎత్తుగా, నా ప్రేమకు ప్రతీకలా,
పూత వేసింది, నిండుగా, నా తనువులా,

కాయ కాసింది, బరువుగా, నా నిరీక్షణలా,
పండు పండింది; ఎడారిగా, నా జీవితంలా,
ఎండి రాలుతున్నది; వడిగా, నా ఆశలా,
పండ్లన్నీ పండి రాలిపోతుంటే;
నీవు మాత్రం రాలేకున్నావు ఎలా?


—వేమిరెడ్డి పద్మావతమ్మ

మాధుర్యమైన పాలతోనూ, అతి మాధ్యుమైన ప్రేమతోను పెంచగలదు.

అలాటి తల్లిప్రేమకు దూరమైన సీతని తను ఎలా పెంచుకొచ్చేడు?

ఫ్రాకులుతికేవాడు. బూట్లు లేసులు ముడివేసేవాడు. స్కూలుకి దిగబెట్టి తను కాలేజీకి పోయేవాడు.

లాభంలేదు. నాచెల్లెలి జీవితం ఇలా బూడిదలో పన్నీరు కాకూడదు. బావగార్ని అడిగేస్తాను. అసలు బావగారు అలాప్రవర్తించరే! ఇందులో ఏదో కిటుకుంది. ఎవరిదో పన్నాగం వుంది. ఎవరికో లాభంవుంది. ఎవరికో అసూయగా వుంది.




బావగారు పిల్లల్ని రోజూ షికారు తీసుకెళతారు.

జ్వరాలొస్తే డాక్టరుకి చూపిస్తారు.

పిండీ గట్రా రుబ్బుకోలేదని మిక్సీ కొన్నారు. స్నేహితుడికి గ్యాస్ స్టవ్ వస్తే తను తీసుకోన్నారు.

మొన్న మూసొస్తే సీతకి బెనారస్ చీర కొన్నారు.

మరి?

సీత పక్షంగా ఆలోచిస్తే-

స్త్రీ తన భర్త మరో స్త్రీతో సంబంధం పెట్టుకుంటే చూస్తూ వూరుకోగలదా?

అసనీ విషయం సీత ఎలా రూఢీ చేసుకుంది?

బావగారు కుటుంబం పట్ల ఎలా ప్రవర్తిస్తున్నారు?

ఇలా పిల్లల కంటేం ఎక్కువయితే సీత ఆరోగ్యం దెబ్బతింటుంది. అని తను వేసెక్టమీ చేయించుకున్నాడు.

సొంతంగా అన్నీ చూస్తేగానీ ఎవరి పక్షంగానూ ఆలోచించ కూడదనుకున్నాడు భాస్కరరావు.

రైలు విజయనగరంలో ఆగింది.

బావగారు పూలమొక్కలకి నీళ్ళు పోస్తున్నారు. చంటివాడికి పాలు పోస్తోంది సీత.

రేడియో సిలోన్‌లో మధురగాయని లత పాడుతోంది.

బిస్కట్ ప్యాకేట్టు సీత చేతిలో వుంచేడు భాస్కరరావు. గాంభీరంగా వున్న ఇంటివాతావరణం నిముషంలో ఆహ్లాదకరంగా మారింది.


బావగారుచేతులు కడుక్కొనివచ్చి భాస్కరరావుని పలకరించేరు. టీ, టిఫినూ, అయ్యేక ఎలా టాపిక్ ఆరంభించాలన్నా ధైర్యం చాలడం లేదు. భాస్కరరావుకి.

''మీ చెల్లెలితో మాట్లాడుతూవుండు. పదినిముషాల్లో వస్తాను.ఊళ్ళో కిరోసిన్ దొరకడం లేదు.'' అంటూబుజ్జిగాడ్ని పట్టుకొని అటు వెళ్ళేదు బావగారు.

'ఏంటి సంగతి?' అని ప్రశ్నించేడు సీతని భాస్కరరావు.

సీత కనుకొనకుల్లోంచి నీళ్ళుబికేయి.

''మీ బావగారుకాలేజిలో చదువు వెలగబెట్టినపుడు సత్యవతి అనే గర్ల్‌ఫ్రెండ్ వుండేదట! ఇప్పుడదీ ఇతనూ విచ్చలవిడిగా తిరుగుతున్నారు.''




"అది నీ అపోహేమో"

"నీ చెల్లెలు ఎలాటి శిక్షణలో పెరిగిందో నీకు తెలుసు నువ్వు వాళ్ళింటి అల్లుడిగా కాకుండా నాకు అన్నయ్యగా నిలబడిఆలోచించు. ఇది యదార్థం."

"నన్ను బావగార్ని అడగమంటావా? ఆ మాత్రం చనువూ అధికారం నాకున్నాయి".

"అడుగు నేచెప్పినట్టు అడక్కు"

"భయం ఎందుకు;"

"జీవితం మంట గలుస్తుందేమోన్న బతుకు భయం"

"నీ స్వశక్తితో నువ్వు బతగ్గలవు"

"తెగతెంపులు నిముషంలో చేసుకోవచ్చు. కానీ కలిస్తేనే సుఖం"

"అలా అయితే రాజీకి రావొచ్చుగా నువ్వు"

"అన్నయ్యా!"

"అవును రాజీలో కొన్నికొట్టుకు పోతాయి.

"తప్పు అతనిదని తెల్సికూడా అది క్షమించరానిదని తెలిసి కూడా నువ్విలా మాట్లాడ్డం ఆశ్చర్యంగావుంది."

"సర్లే బావగారితో మాట్లాడరాదు."

ఇంతలో బావగారు రానే వచ్చేరు.


"ఆఫీసులో గిఫ్ట్‌గా కీచైన్ దొరికింది. మీకోసం వుంచేను భాస్కర్" టేబుల్ మీద నుంచి కీ చైన్ తీసి ఇచ్చేరు బావగారు. భాస్కరరావు బావగార్ని రోడ్డుమీదికి తీసికెళ్ళేడు కబుర్ల కోసం. పార్కులో సిమ్మెంటు బెంచీ మీద కూర్చున్నారిద్దరున్నూ. ఆ బెంచీల మీద ఎన్నో వేసవి సాయంత్రాలు స్నేహం, సంసారం, రాజకీయం, ప్రపంచయుద్ధం, మతకలహాలు, సాహిత్యం విషయాలు చర్చించుకున్నారు. ఎన్నో సార్లు అభిప్రాయాలు కుదరక ఘర్షణలు కూడా జరిగేవి.

ఇలాటి చర్చవస్తుందని ఎవరూ వూహించ లేదు.

అసలు సంగతి ఎత్తేడు భాస్కరరావు.

"నా హాబీలు నావి. యూనియన్ సెక్రటరీగా నా బాధ్యతలు, పలుకుబడి మీకు తెలియనివి కావు. మీటింగులూ అవీ వుంటుంటాయి. ఇంకా అనుమానం పడటం మీ చెల్లెలకి తగదు."

యద్దనపూడి సులోచనారాణి
1985 సూపర్‌హిట్ నవల!
జలపాతం జలపాతం జలపాతం
జలపాతం జలపాతం
జలపాతం జలపాతం
-ఈనెలే విడుదల!
వెల: రూ. 25/-
వెల రూ.25 - అన్ని పుస్తకాల షాపులలోను దొరుకుతాయి. లేదా రూ. 21/- తగ్గించి M.O. చేయండి ఆ రూ. 2కు V.P.P పంపుతాం.
క్వాలిటీ పబ్లిషర్స్
రామమందిరం వీధి, విజయవాడ-520008
SILPA




"మీరామెను అగ్నిసాక్షిగా వివాహ మాడేరు."

"నన్నుమానిస్తున్నారా?"

"మిమ్మల్నికట్టుకున్న సీతేఅనుమానిస్తోంది"

"నిజం దాగదు. కొన్ని కాలం మాత్రమే పరిష్కరిస్తుంది. టాపిక్ వదిలేసి మరేమయినా మాట్లాడండి".

అలా భాస్కరరావు ఎన్నో ఆదివారాలు విజయనగరం వచ్చి చెల్లెని బావగార్ని విడివిడిగా మాట్లాడేవాడు.

జరిగినవి పూసగుచ్చినట్టుగా శ్యామలతో చెప్పేవాడు.

నిజమే. కాలచక్రంసమస్యల్నివిడదీస్తుంది.

బావగారిలోనూ సీతలోనూ మార్పుగమనిస్తునే వున్నాడు భాస్కరరావు ఆరు నెలలు తిరిగే సరికల్లా,

స్నేహితుల్లా ఎంతచక్కగా కలిసిపోయేరు? అనుకున్నాడు అన్నయ్యగా భాస్కరరావు.

ఓ సాయంత్రం-

భాస్కరరావు తనగదిలో పుస్తకం చదువుతున్నప్పుడు-

హఠాత్తుగా బావగారొచ్చేరు. సీత, పిల్లలతో సహా-

కుశల ప్రశ్నల అనంతరం బావగారు ఒక ఇన్లాండ్ లెటర్ భాస్కరరావు చేతిలో వుంచేరు చదవమన్నట్టు సంజ్ఞ చేస్తూ. శ్యామల తండ్రికి రాసిన కన్నీటి ఉత్తరం అది. చెల్లెలు, చెల్లెలు సంసారం అంటూ ప్రతి ఆదివారం విజయనగరం వెళ్ళిపోవడం, తనపట్ల, తన సంసారం పట్ల చూపుతున్న చిన్నచూపు... వగైరాలతో ఉత్తరం నిండివుంది.

భాస్కరరావు భుజంమీద చెయ్యివేస్తూ "భార్యను అతిథిలా చూసుకోవాలి భాస్కరరావు గారూ. ఆమె ఒకింటినించి మిమ్మల్ని నమ్ముకొని వచ్చిన ముఖ్యఅతిథి"

భాస్కరరావుకి ఏమీ తోచలేదు. వెర్రివాడిలా చూస్తూవుండిపోయేడు. ఆటోలో సినిమాకి వెళతాం అంటూ సీతా బావగారూ పిల్లలూ, వాళ్ళతో శ్యామల కూడాను. ●

త్వరలో చలన-చిత్రంగా రాబోతున్న,
'ఆకాశం అంచుల దాకా....
(సినేరియో నవల)
'ది ఫూల్', నిశీథ సామ్రాజ్యం నవలలు
సీరియల్స్‌గా అందిస్తున్న మీ అభిమాన రచయిత
నందూరి రామకృష్ణ కలంనుంచి
జాలువారిన వచన కావ్యం ఏప్రిల్ 85 విడుదల!
వెల 16 రూ/-
రు 15 లు M.O చేస్తే రూపాయికి వి పి పెట్టి పంపుతాం
ఏజంట్లకి పది కాపీలకు 25%. పదికి మించితే 33⅓%
డిస్కౌంట్ లభిస్తుంది! మీ ఆర్డర్లు......
స్వామి పబ్లికేషన్సు
4-1-528/4, ఆబిడ్స్ (జి.పి.ఒ దగ్గర) హైద్రాబాద్-500001
ఫోన్: 44723

నూతన యవ్వనం పొందండి

సంతానవంతులు కండి!
చర్మవ్యాధులనుండి
విముక్తులు కండి!
దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత. దాంపత్య సుఖము లేకపోవుట. ఉబ్బసము. మేహ మచ్చలు. మొదలగు సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స!
పోస్టు ద్వారా చికిత్స కలదు.
క్యాంపులు: *ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు *ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అశోకాలో కోటగుమ్మం దగ్గర మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.
డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ – 521 301
ఫోన్స్: ఆఫీసు: 522 నివాసం: 540